జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 23-6-2025 పేజీలు : 6



### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు

4

## ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను

# అగ్రగామిగా నిలపాలి

- జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి
- ఆయిల్ పామ్ పంట విస్తరణ కు కట్టుదిట్టమైన చర్యలు
- రాబోయే మూడున్నర సంవత్సరాలలో శాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి
- శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్, పంచాయతీ రాజ్, పని తీరు పై సమీక్ష
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు




కరీంనగర్ బ్యూరో,జూన్ 22, (ప్రజాజ్యోతి)

ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలనీ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్ తదితర శాఖల పని తీరు పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %ఢ% పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, కోయ శ్రీ హర్ష, సందీప్ కుమార్ ఝ, సత్య ప్రసాద్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డాక్టర్ సంజయ్ కుమార్, కవ్వంపల్లి సత్య నారాయణ, గంగుల కమలాకర్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల ను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు.

మిగతా 6లో...

# సందిగ్ధంలో 'స్థానికం'

- స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- నెలాఖరులోగా నోటిఫికేషనంటూ మంత్రి పొంగులేటి ప్రకటన
- టీపీసీసీ చీఫ్ కౌంటర్‌తో అయోమయం
- ఎన్నికలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసిన యంత్రాంగం

5 లో..



## జిల్లాస్థాయి చెస్ పోటీలో ద్వితీయ బహుమతి

చొప్పదండి, జూన్ 22(ప్రజా జ్యోతి): కరీంనగర్ లోని రెవెన్యూ గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ హిందీ ఉపాధ్యాయురాలు సుంకే ఉమారాణి ద్వితీయ బహుమతి సాధించారు.



ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిర్వహించిన ఈ పోటీల్లో బహుమతి పొందిన ఉమారాణిని జిల్లా విద్యాధికారి మొండయ్య మెమొంటో అందజేసి అభినందించారు. రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు పసునూరి శ్రీధర్, ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి, మాధవరపు శారద, సంకనబట్ల సురేందర్, సముద్రాల అంజయ్య, బండపల్లి మల్లికార్జున్, సీఆర్పీలు సురేందర్, రమేష్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ తదితరులు కూడా అభినందించారు.

## ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి): జూన్ 22: నేతకాని మహర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్శనాల భువన్ చంద్ర కుమారుడు దర్శనాల అకీరానందన్ జేఈఈ అడ్వాన్స్ లో మంచి ర్యాంకు సాధించి ఐఐటి ఖరగ్పూర్ లో సీటు సాధించిన సందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అకీరానందన్ కి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతకాని మహర్ బిడ్డలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యలు అభ్యసించి అన్ని రంగాలలో విజయం సాధించి అత్యున్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.



## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు

వీణవంక జూన్ 22:(ప్రజాజ్యోతి):వీణవంక మండలం కోర్కల్ గ్రామం నుండి అక్రమంగా మానేరు వాగు నుండి ఇసుక తరలిస్తున్న %యా02ఖీజీ1045, యా02ఖణ%2080 మరియు %యా0ఖణ%2076 నెంబర్ల గల ట్రాక్టర్లు లను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులు ఐన నెధురి కనుకయ్య,ఎల్కపల్లి రాజయ్య మరియు ఎల్కపల్లి సతీష్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.



## కోరుట్లలో కత్తులతో యువకుల హల్ చల్..

### దాడిలో గాయపడిన ఇద్దరు యువకులు

కోరుట్ల, జూన్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి:జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కొందరు యువకులు కత్తుల వీరంగం సృష్టించారు. శనివారం అర్ధరాత్రి కోరుట్ల పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఇన్ గేట్ వద్ద కొందరు యువకులు మద్యం మత్తులో కత్తులతో వీరంగంసృష్టించారు. మాదాపూర్ కాలనీకి చెందిన హైమద్, బన్నీ అనే యువకులపై కొందరు యువకులు తల్వార్తో దాడి చేశారు. ఈ దాడిలో హైమద్, బన్నీలు గాయపడగా వారిని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఇనగేట్ వద్ద యథేచ్ఛగా కొందరు యువకులు తల్వార్తో దాడికి పాల్పడటం కోరుట్ల పట్టణంలో చర్చానీయాంశంగా మారింది.



## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతి పత్రం అందజేత

### - తపాలా ఉద్యోగుల సంఘం గుర్తింపును పునరుద్దరించాలి- అఖిల భారత తపాలా ఉద్యోగుల కేంద్ర సంఘం

జమ్మికుంట, జూన్22( ప్రజాజ్యోతి ): ప్రజా స్వామ్య భారత దేశంలో అత్యున్నత న్యాయ స్థానాలు ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయక ఉద్యోగ సంఘాలను అణచి వేసే ధోరణి అత్యంత శోచ నీయమని తపాలా ఉద్యోగుల సంక్షేమం, చట్ట బద్ధ మైన హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్" సి " కి, ఎన్ ఎఫ్ పి ఈ కి వెంటనే గుర్తింపును పునరుద్దరించాలని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఉకంటి మహేందర్, అద్దెల్ల శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతంగా నల్ల చట్టాల ను వ్యతిరేకిస్తూ వెంటనే ఉపసంహారణ కోసం దేశ వ్యాప్తంగా రైతులు చేపట్టిన రైతాంగా పోరాటానికి ఆర్థిక మద్దతును, సంఘీభావాన్ని ఇచ్చిందన్న కల్పిత, నిరాధార ఆరోపణలతో కూడిన ఫిర్యాదును స్వీకరించిన తపాలా శాఖ సీసీఎస్ -ఆర్ ఎస్ ఏ -1993 రూల్స్ ప్రకారం ఎన్ ఎఫ్ పి ఈ, దాని అనుబంధ సంఘం ఏ ఐ పి ఈ యు - గ్రూప్ " సి " కి పోస్టల్ డైరెక్టరేట్ 26-04-2023 న గుర్తింపును ఉపసంహారించింది. దీనివల్ల తపాలా ఉద్యోగ సంఘానికి అధికారులతో ఉన్న సంప్రదింపుల హక్కులకు విఘాతం కలిగింది. వీటితో పాటు చట్ట బద్ధ మైన, సంస్థా గత విధులల్లో పాల్గొనకూడదని డైరెక్టరేట్ ఆదేశాలలో ఆక్షేపింపబడినవి. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ ఉద్యోగ సంఘం దేశంలోని ప్రధాన హై కోర్ట్ లలో పోస్టల్ డైరెక్టరేట్ ఆదేశాలు ఉపసంహరించు చుకోవాలని తపాలా ఉద్యోగ సంఘం రిట్ పిటిషన్లను సమర్పించగా రాంచి -జార?ండ్ హై కోర్ట్ 12-4-2024 న ఆక్షేపింపబడిన డైరెక్టరేట్ ఆదేశాలపైన స్టే ఆర్డర్ విధించి మునుపు ఉన్న అన్ని హక్కులు ఉద్యోగ సంఘానికి తుది తీర్పు వేలువడే వరకు కొనసాగించాలని తీర్పు ఇవ్వడం జరిగినిది. అయినా ఉద్దేశపూర్వకంగా కోర్ట్ తీర్పును అమలు చేయక పోవడం శోచనీయమని,సుప్రీం కోర్ట్ సైతం 24.9.24 న తుది తీర్పు వేలువడేవరకు హై కోర్టులు ఇచ్చిన స్టే ఆర్డర్లు కొనసాగించాలని కేసును హై కోర్టుకు తిరిగి బదిలీ చేసే క్రమంలో ప్రకటించడం జరిగినదని, నిరాధార, కల్పిత లేదా ఒక వ్యక్తి చేసిన తప్పుకు పూర్తి సభ్యులు ఆధారపడిన సంఘాన్ని ప్రమాదంలో నెట్ట కూడదని అందుకే తుది తీర్పు వరకు రాంచి హై కోర్ట్ స్టే ఆర్డర్ కొనసాగించి అన్ని హక్కులు కల్పించి సభ్యత్వ రుసుము చెల్లించే సభ్యుల సంక్షేమం చూడాలని పేర్కొన్నది. 18 ఫిబ్రవరి 25 న రాంచి హై కోర్ట్ తన తుది తీర్పును వెలువడిస్తూ తపాలా ఉద్యోగ సంఘాలకు సంబందించిన 5సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే గుర్తింపు 18 జూలై2024 తో ముగిసిందని, 18జూలై2025 వరకు అన్ని సంఘాలకు ఒక సంవత్సరం గుర్తింపు గడువు పొడగించినందున ఎన్ ఫ్ పి ఇ మరియు దాని అనుబంధ సంఘం ఏ ఐ పి ఈ యూ గ్రూప్ సి సంఘాలకు సభ్యత్వ ధ్రువీకరణ ప్రక్రియ ముగిసేంతవరకు అన్ని గుర్తింపు సంఘాల మాదిరి గానే మునుపటి అన్ని హక్కులు మూడు నెలల గడువు లోగ కల్పించాలని తీర్పునిచ్చిందని, మూడు నెలలు దాటినా ఉద్దేశ పూర్వకంగా ఈ ప్రభుత్వం తపాలా శాఖకు ఉద్యోగ సంఘానికి గుర్తింపును పునరుద్దరణ చేస్తూ సంస్థాగత హక్కులు కల్పించాలనే ఆదేశాలు ఇవ్వడం లేదని తెలుపుతూ సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తిగారైన గౌరవ జస్టిస్ బి ఆర్ గవాయి గారికి తమ హక్కుల కోసం, సంక్షేమం కోసం సంఘం లో కొన సాగుతున్న 65%సభ్యులు ఆధార పడ్డ మెజారిటీ సంఘానికి అన్ని హక్కులు కల్పించేలా తక్షణమే జోక్యం చేసుకొని సంఘానికి గుర్తింపు పునరుద్దరణ చేసేలా ప్రభుత్వానికి, పోస్టల్ డైరెక్టరేట్ కి ఆదేశాలు జారీ చేయాలనీ అఖిల భారత తపాలా ఉద్యోగుల గ్రూప్ "సి "కేంద్ర సంఘం కార్యదర్శి కామ్రేడ్ నరేష్ గుప్తా వినతి పత్రం సమర్పించినరాని , భారత దేశ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న మొదటి తపాలా ఉద్యోగుల సంఘం ఎన్ ఎఫ్ పి ఈ మాత్రమే అని, ఇది దేశాన్ని ప్రేమించే దేశ భక్తుల సంఘమని, సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న, తపాలా శాఖకు అనుక్షణం వెన్నముఖగా నిలుస్తు తపాలా శాఖ అభివృద్దికి పాటుపడుతూ, 160 సంవత్సరాల నిర్విరామ ప్రజాసేవకలిగిన తపాల శాఖ ప్రైవేటీకరణను పలుమార్లు అడ్డుకుంటూ నిరంతర ప్రజా శ్రేయస్సును కోరే నిస్వార్థ పూరిత సంఘమని, ఎంతో మంది త్యాగ ధనుల, నాయకుల ఆశయాల పునాదుల మీద నిర్మించ బడ్డ సంఘమని ,అలాంటి సంఘాన్ని అణచివేయాలనుకోవడం సరికాదని, వేంటేనే రాజ్యాంగానికి లోబడి న్యాయ స్థానాలు జారీ చేసిన ఆదేశాలను అమలు చేయాలనీ ,ఉద్యోగ సంఘానికి గుర్తింపును పునరుద్దరణ చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ఏ ఐ పి ఈ యూ గ్రూప్ సి అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ యూ మహేందర్, కామ్రేడ్ ఏ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేసారు.



## పాఠశాలలో నయా దందా

### మూడు పుస్తకాలు ఆరు పెన్నులు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆగడాలు

### డి ఈ ఓ, ఎం ఈ ఓ కుమ్మక్కయ్యారా అని పలువురు గుసాగుసలు...

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 22, ప్రజా జ్యోతి: కొందరికి విద్య జ్ఞానం కోసం అయితే మరికొందరికి అదే విద్య డబ్బులు సంపాదించడానికి దందాగా మారింది అని బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపినారు. ఇలాంటి దందాల పరిస్థితి నేటికీల వెలుగుచూస్తున్నాయి. వివరాల్లోకి వెళితే జూన్ మాసంలో వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలు మళ్లీ తెరుచుకున్నాయి. దీనినే అదునుగా చేసుకొని ప్రైవేట్ పాఠశాలలు నయా దందాను మొదలుపెట్టాయి. వారి ఇష్టానుసారంగా ఫీజులను పెంచి పేదోడు, మధ్యతరగతి, ఉన్నవాడు అని చూడకుండా ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డిని విరుస్తున్నాయి. అలాగే వారికి సంబంధించిన పాఠశాలలోని పుస్తకాలు కూడా కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులతో చెప్పడం, విద్యార్థులతో చీటీలు రాసి పంపడం కోసమెరుపు.... ఒకవేళ తల్లిదండ్రులు వారికి తెలిసిన బుక్స్ స్టాల్ కి వెళ్లి తీసుకొస్తే మేము రాసిచ్చిన దాంట్లోనే తెచ్చుకోవాలని లేదంటే ఈ బుక్కులు పనిచేయవని చెప్పడం పాఠశాల యాజమాన్యం తీరు... కనీస వసతులు లేని అనగా పాఠశాలకి అనుమతులు సరిగా ఉండవు, పిల్లలు ఆడడానికి ప్లేగ్రౌండ్ కూడా లేని ఎన్నో ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. అలాంటి పాఠశాలలను ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అనేది ప్రశ్నగా మారింది. ఉన్నతాధికారులకు ఏమైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఆమ్యామ్యాలు ముట్టజెప్పుతున్నారేమో అన్న అనుమానాలు ఉన్నాయి.. డి.ఈ.ఓ, ఎం.ఈ.ఓ కుమ్మక్కయ్యారు అని విద్యార్థుల తల్లిదండ్రులు గుసగుసలాడుతున్నారూ. ఇకనైనా ఉన్నతాధికారులు కల్లుతెర్చుకొని విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని, విద్యార్థుల కు రానున్న రోజుల్లో ఇలాంటివి పునరుద్ధరానా కాకుండా చూసుకోవాలి లేని పక్షాన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి పిలుపునిస్తామని జెట్టి నరేంద్ర అన్నారు. సమావేశంలో బీసీ విద్యార్థి నాయకులు శ్యామల దినేష్, కర్నాల గౌతం కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు**

**జమ్మికుంట, జూన్22( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పేర్కొన్న హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక జమ్మికుంట పట్టణ ప్రెస్ క్లబ్ లో ఫోరం నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల హామీల అమలు సాధనకు ప్రెస్ మీట్ నిర్వహించినట్టు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను మాత్రమే గుర్తు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని వేయాలని సూచించారు. తద్వారా భావితరాలకు ఉద్యమకారుల గురించి తెలిసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యమకారులకు 20 శాతం వాటా ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అవకాశాలు ఇవ్వాలని అన్ని పార్టీలను అడిగారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరు బాటలో నడిచిన ఉద్యమకారులను మరువద్దని విన్నవించారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలన్నారు. తాము కోరుతున్నవి ఆర్థికేతర అంశాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యమకారుల పక్షాన వారి సంక్షేమం కోసం ఉద్యమకారుల ఫోరం కొట్లాడుతుందని వెల్లడించారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు




చేయాలని, జార?ఒడ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించేందుకు తొలుత ఓ కమిటీని వేయాలన్నారు.వాసాల రామస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 1969 తర్వాత మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని వెల్లడించారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు .. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు మాత్రమే అని, వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్టుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆకుల రాజేందర్, వాసాల రామస్వామి, మండల టౌన్ అధ్యక్షులు పొట్లాల మల్లేష్, నారపల్లిఅంజన్న, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్,రామిడి సూర్య, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ ని సన్మానించి నా బిజెపి నాయకులు



**కొనరావుపేట జూన్:22. (ప్రజా జ్యోతి):** కొనరావుపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ ఏఎస్ఐగా పదోన్నతి పొందగా బిజెపి నాయకులు షాలువ కప్పి సన్మానించారు ఇందులో సుధాగోని సాయి కృష్ణ ఆంజనేయులు జలంధర్ ఉన్నారు.

## ఈ కంపు కొడుతున్న కాలువ బాగు చేసేది ఎప్పు డో



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 22:** కారువ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మల్లయ్య కుంట నుండి నీలకంఠ చెరువు వరకు నడి ఊర్లో నుండి ఉన్న కాల్వ హాస్తవ్యస్తంగా తయారు కావడంతో కాలువకు ఇరువైపులా ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మల్లయ్య కుంట నుండి ఆ కుంటలో నీళ్లు నీలకంఠ చెరువులోకి వెళ్తుంటాయి ఈ కాలువ తరుచూ కురుస్తున్న వర్షాలకు కాలువ చుట్టుప్రక్కల ఉన్న మట్టికూరి సమాంతరంగా మారింది కొన్ని చోట్ల గుంతలు ఏర్పడి కలుపు మొక్కలు ఏపీగా పెరిగాయి విష సర్పాలు ఇండ్లలోకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు గుంతల్లో పందులు స్వైరవిహారం చేయడంతో ఈగలు దోమలు వృద్ధి చెంది దుర్వాసన తో ప్రాణాంతకరమైన కలరా టైఫాయిడ్ మలేరియా లాంటి వ్యాధుల బారినపడి ఆసుపత్రుల్లో వైద్యం కొరకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ఆర్థికంగా శరీరకంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కాలువ బాగు చేయించాలని పలుసార్లు సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకునే నాథులు లేక గత ఏళ్ల నుండి ఈ దుస్థితిని అనుభవిస్తూనే ఉన్నామన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకుని కాల్వ బాగు చేయించాలని బాధితులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ని కలిసిన మున్నూరు కాపులు

**-సామాజిక వర్గం మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కనిపించాలి**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**



**కోనరావుపేట:జూన్. 22(ప్రజా జ్యోతి):** తెలంగాణలోనే అతిపెద్ద సామాజిక వర్గమైన మున్నూరు కాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని మున్నూరు కాపు బిడ్డ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపుల ఆధ్వర్యంలో హైదరాబాదు గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజును కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లు కచ్చకాయల ఎల్లయ్య చలికెల తిరుపతి మున్నూరు కాపు జిల్లా నాయకులు కూరగాయల కొమురయ్య ఫ్యాక్స్ డైరెక్టర్ తోటరాజు అమీరిశెట్టి భూమిరెడ్డి పొంశెట్టి శంకర్ ఇప్పపూల అజయ్ కచ్చకాయల బాలరాజు జలపతి ఎర్రం గంగ నరసయ్య సోయనేని కర్ణాకర్ బోప్ప బిక్షపతి సురేష్ మధు సాయి ప్రతాప్ పరశు రాములు బాలరాజు తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికైన యోగేశ్వరి

**కరీంనగర్ టౌన్,జూన్ 22,ప్రజాజ్యోతి:** ఈనెల 18 నుండి 22 వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎం.యోగేశ్వరి అనే క్రీడాకారిణి ఎంపికైననట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు,బాసర వేణి లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈనెల 04 నుండి 06 వరకు నల్గొండ జిల్లా నక్రికల్ లో జరిగిన జూనియర్స్ గర్ల్స్ హ్యాండ్ బాల్ స్టేట్ లెవెల్ చాంపియన్షిప్ పోటీలలో కరీంనగర్ జట్టు తరుపున ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి చెందిన ఎం.యోగేశ్వరి అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు,

ఈ సందర్భంగా యోగేశ్వరిని తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్



కుమార్,డిపైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందలి మహిపాల్,జనార్ధన్ తదితరులు అభినందించారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన చల్మెడ



**కొనరావుపేట:జూన్. 22(ప్రజా జ్యోతి):** మండలంలోని మల్కాపేట గ్రామానికి చెందిన బొల్లారం తిరుపతి – శ్రీలతగార్ల కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు అతని వెంట మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య మహేందర్ వంశీకృష్ణ జవాజి ప్రసాద్ వీరయ్య దేవదాసు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

-కోరుట్ల సీఐ సురేష్ బాబు





**కోరుట్ల, జూన్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధిః** మద్యం సేవించి వాహనం నడిపి మీ కుటుంబలకు ఇబ్బందులకు గురి చేయకూడదని కోరుట్ల సీఐ సురేష్ బాబు సూచించారు. ఆదివారం సీఐ సురేష్ బాబు ఆదేశాలనుసారం కోరుట్ల ఏ ఎస్సై సత్తయ్య, అలీముద్దీన్ ల నేతృత్వంలో పట్టణంలోని అయిలాపూర్ రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు వాహన పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కోరుట్ల పోలీస్ సిబ్బంది. హెడ్ కానిస్టేబుల్ హరికృష్ణ,కానిస్టేబుల్ రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

# రైతు నేస్తం ఆరుద్ర పురుగు

**-కొన్ని గ్రామాల్లో కనిపించిన ఆరుద్ర పురుగులు-ఇవి ఎక్కువగా కనబడితే ఆ సంవస్త సంవృద్ధిగా వర్షాలు పడతాయి అని రైతుల నమ్మకం-అంతరించి పోతున్న "ఆరుద్ర పురుగు" ఆరుద్ర కార్తెలో మాత్రమే కనిపించె అరుదైన అతిథి ఆరుద్ర పురుగు-కేవలం సీజన్ లో మాత్రమే కనబడి మళ్ళీ సంవత్సరం తరువాత కనబడే పురుగు ఆరుద్ర పురుగు మాత్రమే**



**జగిత్యాల,జూన్22, ప్రజాజ్యోతిః** ఆ దేవుడి లీలలో ఇదొకటి...కేవలం ఒక సీజన్ లో మాత్రమే కనిపించి మల్లి ఏడాది వరకు కనిపించని జీవుల్లో ఇవి ఒక జాతి.ఆరుద్ర పురుగు... ఇవి కనిపించే సీజన్ మాత్రం ఈ అరుద్రే ఇదిఅన్నదాతకు నేస్తం ఆరుద్ర తొలకరి జల్లులు మట్టిని తాకినవేళ పుడమి తల్లికి కుంకుమ దిద్దినట్టు పొలాల్లో కనిపించే అరుదైన కీటకం ఆదివారం రోజున ఆరుద్ర కార్తీ ప్రారంభం రోజున మా తోటలో దర్శనభాగ్యాన్ని కలిగించింది అని తాటిపెల్లి కి చెందిన కొల గంగారెడ్డి తెలిపారు.పొలాల్లో ఆరుద్రలు వచ్చేస్తున్నాయంటే..రైతులకు ఆనందంగా ఉంటుంది వర్షాలకు శుభసూచకంగా భావిస్తారు అని అన్నారు.ఆరుద్ర కార్తెలో మాత్రమే దర్శనమిచ్చే మా అపురూప అతిథి అని కొనియాడారు.ఎర్రటిఎరుపురంగులో మక్మల్ మెరుపుతో భలే ఉంటాయ్ అని ముట్టుకుంటే ముడుచుకుంటాయ్ ముద్దుగా ఉంటాయి అని మా ప్రతినిదికి చెప్పుకొచ్చారు తను మాట్లాడుతూ మేము తెలిసీ తెలియక చిన్నప్పుడు అగ్గిపెట్టెల్లో బంధించేవాళ్లం..కాసేపు ఆడుకుని పొలంలో వదిలేసేవాళ్ళ%శీ% అని చెప్పుకొచ్చారు.కొన్ని చచ్చిపోయేవి పాపం కొన్ని బ్రతికేవి అని అన్నారు ఈ అతిథి ఏరువాక సమయంలో కుప్పలుకుప్పలుగా వచ్చేవి ఇప్పుడు ఇవి తక్కువ అయ్యాయి ఎందుకు అంటే పెస్టిసైడ్స్,ఎరువులు అధికంగా వాడకంతో ఆరుద్రజాతీ అంతరిస్తోంది అని అన్నారు ఈ ఆరుద్ర పురుగు వలన చాలా లాభాలు ఉన్నాయి అని తెలిపారు అవి ఏమి అంటే ఆరుద్ర పురుగు చేసే లాభం చాలా ఉంటుంది భూమిలో వుండే చెదలను, పనికి రాని పూరుగులని తిని భూమిని సారవంతము చేసి రైతు కు లాభం చేకూరుస్తుంది అని తెలిపారు ఈ కాలంలో వివిధ రకాల పెస్టిసైడ్స్ మూలంగా ఇవి కనిపించకుండా పోతున్నాయి అని వివరించారు అలాగేఈ అతిసుందరజీవిని పురుగు అనాలనిపించదు మా నేస్తం అని పిలవాలి అని పిస్తుంది అని చెప్పుకొచ్చారు.ఆరుద్ర కార్తెలో మాత్రమే పలకరించే మా ఆత్మీయరైతునేస్తము అని అన్నారు.ఈ అరుద్రపురుగులు అనేవిఇప్పటి తరానికి ఇవేవో తెలియదు.. కానీ పల్లెటూళ్లో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే మెసేజ్ ఎంటో స్పష్టంగా తెలుసు..ఇవి రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. వీటిని ఏ రైతు చంపడు.. ఎవ్వరినీ చంపనీయడు.. దేవతలకు , వరుణ దేవుడికి ప్రతిరూపంగా వీటిని భావిస్తారు.. కొలుస్తారు..అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగపడికాలమవుతుందనుకుంటేనే మనుషులకు కనిపిస్తాయి. ఈ పరుగులు గ్రామాల్లో కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సంవృద్ధిగా వర్షాలు పడుతాయని సంకేతం.. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది.ఈ అరుద్ర పురుగులు మనకు కనిపిస్తున్నాయంటే ఈసారి కాలమైనట్టే లెక్క. 'అరుద్ర'తో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.బీడువారిన నేతలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలామంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. అలా ఆరుద్రపురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ..రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. అలా..ఆరుద్ర పురుగులకు , రైతులకు అవినాభావ సంబంధం ఉంది. ఎర్రగా, బొద్దుగా చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు శు భసూచకంగా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదటు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. ఎర్రగా..బొద్దుగా..చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. సాధారణంగా ఈ ఆరుద్ర పురుగులు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి. ఈ పురుగులను రైతులు చూస్తే చాలు ఆనందంతో పరవశించిపోతారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని రైతుల నమ్మకం. మనిషి స్వార్థం కోసం విచ్చలవిలవిడి ఎరువులు, రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్య కాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఈ ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల..పట్టు పురుగు అనీ, చందమామ పురుగు అనీ, లేడీ బర్డ్ అనీ, ఇంద్రగోప పురుగు అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడటానికి ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద కాసింత ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**పట్టణ ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్.**

**ఎంఐఎం పార్టీలో భారీ చేరికలు.**



**కోరుట్ల, జూన్ 22, ప్రజాజ్యోతి ప్రతినిధిః** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరుట్ల పట్టణ ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ అన్నారు. ఆదివారం కోరుట్ల ఎంఐఎం పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వాజిద్, యూత్ ఐకాన్ అధ్యక్షుడు హఫీజ్ ఖురేషి ల ఆధ్వర్యంలో అస్లాం హుస్సేన్ 40 మంది యువకులతో కలిసి పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా అస్లాం హుస్సేన్ మాట్లాడుతూ కోరుట్లలో మజ్లిస్ పార్టీ చేస్తున్న సేవల ను చూసి పార్టీలో చేరడం జరిగిందన్నారు. కోరుట్ల ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ యూత్ ఐకాన్ అధ్యక్షుడు హఫీజ్ ఖురేషిలు మాట్లాడుతూ యువత మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, రాబోయే మున్సిపల్ ఎన్నికలు లో మజ్లిస్ పార్టీ 10 నుంచి 15 సీట్లలో పోటీ చేస్తోందని పేర్కొన్నారు. ఎంఐఎం పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని, పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సందిగ్ధంలో 'స్థానికం'

**కరీంనగర్ జూన్ 22:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణపై సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. కొంతకాలంగా తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతుండగా, ఈ విషయమై ప్రభుత్వం ఇంకా ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. ఈ నెలాఖరులోగా పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ ఉంటుందని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనతో ఆశావహుల్లో ఉత్సాహం నిండింది. అయితే కోర్టులో ఉన్న అంశాన్ని తనకు సంబంధం లేని శాఖపై ప్రకటన ఎలా చేస్తారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మంత్రితి పొంగులేటి ప్రకటనపై కౌంటర్ ఇవ్వడంతో ఎన్నికల నిర్వహణ సందిగ్ధంలో పడింది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం ప్రకటిస్తూ చట్టబద్ధత కోసం కేంద్రానికి పంపింది. దీంతో బీసీ రిజర్వేషన్లు తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ కొద్ది రోజులుగా నిరసన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. దీంతో అసలు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియక ఆశావహులు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్రంలో చివరిసారిగా 2019లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగగా, 2024 ఫిబ్రవరి 1వ తేదీన సర్పంచ్‌ల పదవీకాలం ముగియగా, ఎంపీటీసీ, ఎంపీపీల పదవీకాలం జూలై 3న ముగిసింది. అలాగే జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ చైర్మన్ల పదవీకాలం అదే సంవత్సరం జూలై 4న ముగిసింది. ఆగస్టులో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో అప్పటి నుంచి ప్రభుత్వం స్థానికసంస్థల్లో ప్రత్యేకాధికారులను నియమించింది. రాష్ట్రంలో ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి సంవత్సరం కావస్తున్నందున స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రభుత్వానికి అనివార్యంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా జిల్లా అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉంది. ఆ దిశగా అవసరమైన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా ఓటరు జాబితాను కూడా సిద్ధం చేశారు. జిల్లాలో 16 మండలాలు ఉండగా, 306 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 16 జడ్పీటీసీ, 16 ఎంపీపీ స్థానాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 130 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో మూడు స్థానాలు విలీనం అయ్యాయి. దీంతో ఎంపీటీసీల సంఖ్య 127కు తగ్గింది. అయితే భీమారం, భీమిని మండలాల్లో ఒక్కొక్క స్థానం కొత్తగా పెరగడంతో ప్రస్తుతం ఎంపీటీసీల సంఖ్య 129కి చేరింది. అలాగే జిల్లాలోని గ్రామాల్లో మొత్తం 3,76,852 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 2,680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారుల నియామకం కూడా పూర్తయింది.

## ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను

# అగ్రగామిగా నిలపాలి

**జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి**

**ఆయిల్ పామ్ పంట విస్తరణ కు కట్టుదిట్టమైన చర్యలు**

**రాబోయే మూడున్నర సంవత్సరాలలో శాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి**

**శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్, పంచాయతీ రాజ్, పని తీరు పై సమీక్ష**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**




**కరీంనగర్ బ్యూరో,జూన్ 22, (ప్రజాజ్యోతి)**
ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలనీ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్ తదితర శాఖల పని తీరు పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %డ% పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, కోయ శ్రీ హర్ష, సందీప్ కుమార్ ఝ, సత్య ప్రసాద్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డాక్టర్ సంజయ్ కుమార్, కవ్వంపల్లి సత్య నారాయణ, గంగుల కమలాకర్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల ను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంగా గత పాలకుల హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను సరి చేస్తూ ఆర్థికపరమైన వెసులుబాటు చేసుకొని పాలన సాగిస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పని చేయాలని అన్నారు. ప్రజలకు మేలైన పాలన అందించాలని, ఎక్కడా ఎటువంటి అవినీతి ఆస్కారం లేకుండా పాలన చేయాలని అన్నారు.జూలై వరకు అవసరమైన విత్తనాలు, ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. యూరియా వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తక్కువ సరఫరా చేస్తుందని, అవసరమైన మేర మాత్రమే యూరియా వాడాలని, అధికంగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతుందని, భూమికి నష్టం జరుగుతుందని, దీని పై రైతులకు రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఆయిల్ పామ్ సాగు పై మరింత శ్రద్ద వహించాలని అన్నారు. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు మించి ఆయిల్ పామ్ విస్తరణ చేపట్టాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట చేతికి వచ్చిన రైతుల అనుభవాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలని అన్నారు.హార్టికల్చర్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖలోని ఏ.ఈ.ఓ, ఏ.ఓ లు కూడా లక్ష్యాలు నిర్దేశించుకోని పని చేయాలని మంత్రి ఆదేశించారు.నగరం పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు పెద్ద ఎత్తున చేయాలని మంత్రి తెలిపారు.విద్యా శాఖ పట్ల జిల్లా కలెక్టర్ లు శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య అందాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు పెంచాలని, మన ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మార్కులను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్%డ%బీ శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, ఎక్కడైనా శిథిలావస్తలో పాఠశాలలు ఉంటే వెంటనే అక్కడి నుంచి తరలించాలని, వర్షా కాలంలో ఎట్టి పరిస్థితుల్లో కొనసాగించవద్దని అన్నారు.ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని, గతంలో జరిగిన అస్తవ్యస్థ పాలన ను సరిదిద్దాల్సిన అవసరం ప్రస్తుతం మన పై ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ లకు జిల్లా అధికారులు మాత్రమే ఆహ్వానించాలని, కింది స్థాయిలో ఫీల్డ్ అధికారులను డిస్టర్బ్ చేయవద్దని అన్నారు. జిల్లాల పరిధి తగ్గిపోయిందని కలెక్టర్లు మరింత క్షేత్ర స్థాయిలో పనిచేసే అవకాశం లభించిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పాలనపై దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు.ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు.విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు.లిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పూర్తిస్థాయిలో కాకపోయినా తమకు ఉన్న పొలంలో కొంతమేర వరి నుంచి ఆయిల్ పామ్ వంటి పంటలకు విస్తరించాలని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, పెద్ద రైతులను గుర్తించి వారిచే ముందు కన్వెర్ట్ చేయాలని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక గుంట భూమి కూడా పడావు పడకుండా వ్యవసాయ సాగు జరగాలని అన్నారు. వరి మాత్రమే కాకుండా క్యాష్ క్రాప్స్, హార్టికల్చర్ పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అన్నారు.బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల మొదటి రోజులోనే పంపిణీ చేయాలని అన్నారు. రాజకీయాల కతీతంగా గ్రామం మొత్తం ఐక్యంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని, ఎక్కడ అనర్హులకు ఇండ్లు రావద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, పేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, మొదటి ఏడాది 62 వేల కోట్ల రూపాయల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఎరువుల కొరత ఎక్కడా లేదని, ప్రతి మండలం వద్ద అవసరమైన స్టాక్ అందుబాటులో పెద్తున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశామని, రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని అన్నారు. వేములవాడ లో సూరమ్మ ప్రాజెక్టు, శ్రీపాద నారాయణ పురం ప్రాజెక్టు అవసరమైన భూ సేకరణ చేసేందుకు నిధులు విడుదల చేయాలని అన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, భారత దేశం అవసరాల కోసం పెద్ద ఎత్తున ఎడిబుల్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ ప్రోత్సహించడం చాలా మంచి పరిణామమని అన్నారు. ప్రతి రైతుకు వరి పంట సాగు చేయడం వల్ల సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది, ఆయిల్ పామ్ పంటతో ఎంత ఆదాయం వస్తుందో స్పష్టంగా తేడా తెలిసేలా అధికారులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. తాను వేసిన 48 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట నేడు చాలా బాగా దిగుబడి వస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ సాగు కట్టింగ్ కు నైపుణ్య శిక్షణ పెంచాలని, ఆయిల్ పామ్ కంపెనీలను స్థానికంగా చిగురు మామిడిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. కరీంనగర్లో గతంలో సీఎం స్పెషల్ ఫండ్ క్రింద 350 కోట్ల నిధులతో 120 రోడ్ల నిర్మాణ పనులు స్టార్ట్ చేశామని, గత ఏడాదిన్నర కాలంగా ఆ పనులు ఆగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని, ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జి మంత్రి వర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ రోడ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ వ్యవస్థ పని తీరు పర్యవేక్షించాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,. సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. జగిత్యాల జిల్లాలో అధిక మొత్తంలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, ఆయిల్ ఫామ్ పంటకు ధర పెంచేలా చూడాలని అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను పేదలకు త్వరితగతిన మంజూరు చేయాలని అన్నారు. విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మెట్టపల్లి హై స్కూల్ శిథిలావస్థలో ఉందని, పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం 80% పూర్తయిందని, దానిని వేగవంతంగా పూర్తి చేసి ఈ పిల్లలను ఆ భవనానికి తరలించాలని అన్నారు. మెట్టపల్లి ప్రాంతంలో ఉర్దూ ప్రభుత్వ పాఠశాల పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు.లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని అన్నారు.గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్దతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందని అన్నారు.విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు.